# భారత స్వాతంత్ర్య నూతన ప్రణాళిక : కాంగ్రెసు ఆమోదం

( మొదటి పేజీ కొరవ )

బ్రిటిష్‌వారు చేసిన నిర్ణయాలను మనం ఆమోదించ డానికిగాని, నిరసించడానికిగాని వీలుండేది. కాని, ఈ సారి బ్రిటిష్‌వారి నిర్ణయం విషయంలో మనం పూర్వపురీతిగా ప్రవర్తించడానికి వీలులేదు. దానిని కాంగ్రెస్ ఆమోదించడానికి ముఖ్యంగా బాధ్యత వహించేవాడను నేనే. అంతమాత్రాన ఆ ప్రకటన లోని ప్రతి అక్షరాన్ని నేను ఆమోదిస్తున్నానని ఎవ్వరూ భావించరాదు. అందలి ప్రధాన సూత్రాలనే నేను ఆమోదించాను.

"ప్రస్తుతం అదివిదేశ ప్రతిపత్తి, సంపూర్ణ స్వాతంత్ర్యాలలోని గుణదోషాలను గురించి వాదించుకోవడం నిరర్థకమే. ప్రభుత్వం అధినివేశ ప్రభుత్వం రీతిగా పనిచేస్తుండాలని, సాంప్రదాయాలను ఏర్పరచుకోవాలనే కాంగ్రెస్ కోరుతున్నది.

"ప్రస్తుత సమయం బహుక్లిష్టమై. అనేకకష్టాలతో కూడుకునివున్నది. నేడు మనం కార్యభారాన్ని నిర్వహించవలసి వున్నది. మనం ప్రప్రథమం భారతదేశ స్వాతంత్ర్యాన్ని సుస్థిరంచేసి, దృఢమైన కేంద్రప్రభుత్వం ఏర్పాటేలాగ చేయాలి. దృఢమైన, సుస్థిరమైన కేంద్రప్రభుత్వాన్ని స్థాపించినమీదట ఇక తక్కిన కార్యక్రమాలవిషయంలో అంతగా చిక్కులేవీ వుండవు. కాంగ్రెస్ చాలా భారవంతమైన కార్యాలను నిర్వహించవలసి వున్నది. కాంగ్రెస్‌సంస్థను దృఢపరచడానికి మీరు యావచ్ఛక్తిని వినియోగించి కృషిచేయాలి. ఈ దేశంలో సంభవించే ప్రమాదాలను బైటదేశాలద్వారా రానున్న ప్రమాదాలను మనం ఎదుర్కోవలసి వుంటుంది. మనం దృఢతరంగా వుండకపోతే మనకు పతనం తప్పదు."

## సర్దార్ పటేల్ ప్రసంగం

పండిట్ జవాహర్‌లాల్ ఉపన్యాసం ముగించగానే, జూన్ 3వ తేదీనాటి ప్రణాళికను సమర్థిస్తూ ఉద్రేకపూరితులై సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపన్యసించారు.

భారతదేశం సర్వశక్తి విలసితమయ్యేటట్టు చూడడం, అందుకోసం కృషిచేయడం ప్రతికాంగ్రెసువాడి విధ్యుక్తధర్మం.

## భయపడి లొంగిపోలేదు

కాంగ్రెసు వర్కింగుకమిటీ భీతిచెంది ఇలా లొంగిపోయిందనడం సరికాదు.

పంజాబ్ ప్రజలు కొందరు తమను కాంగ్రెస్ వినవాదిందన్నారు. అయితే దానికి నన్నేమి చేయమంటారు? అక్కడికి నేనొక పెద్ద సైన్యాన్ని పంపాలా? నేనెంతో దిగులుపడి పరితపిస్తున్నాను. ఇండియాహృదయం భగ్నపరచబడింది.

## హత్యాకాండకన్న విభజన మేలు

పంజాబ్ రాష్ట్రాన్ని రెండు మండలాలుగా విభజించి వాటిలో వేర్వేరు ప్రభుత్వాల స్థాపనకు అనుకూలంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక తీర్మానంచేసింది. అమాయక ప్రజలు హత్యచేయబడడం కన్న విభజన ఎన్నోవిధాలుగా మేలు.

ఇంతటి ముఖ్యసమస్యపై అఖిల భారత కాంగ్రెస్ సంఘం నిర్ణయించవలసిన అవసరం రావడం కాంగ్రెసు చరిత్రలో ఇదే ప్రథమం.

భారత దేశాన్ని విభజించడం ఒక్కరికైనా సంతోషకరంకాదు. ఈ సంగతి తలచుకొంటేనే నా హృదయం కంపించిపోతున్నది. నేడు మనం బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాడవలసిన అవసరంలేదు భారతదేశంలో ఇంకా తిష్ఠవేసుకొని కూర్చోవాలని బ్రిటిష్‌వారు ఆశించడంలేదు.

## భయపడి ఇలా తీర్మానించారనడం ఘోరం

భయపడి, మైనారిటీ ప్రణాళికను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆమోదించిందన్న ఆరోపణను ఖండిస్తూ భయమంటే ఏమిటో కాంగ్రెసు వర్కింగు కమిటీకి తెలియదని సర్దార్ అన్నారు.

ఇప్పుడు కాంగ్రెసు వర్కింగు కమిటీ సూచించిన విధానాన్ని కాకుండా మరే మార్గాన్ని మనం అనుసరించదలచినా అది కంటకాన్వితమైనదే కావడంకాక, కాంగ్రెసు నష్టంపాలవుతుంది కూడా.

"భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందడానికి ఇదొక్కటేమార్గం. విస్తరించనున్న స్వాతంత్ర్యాన్ని భారతదేశం కాలదననగండా? అలా అనుకోవడం కేవలం వెర్రితనం. ముందు బ్రిటిష్‌వారిని పైకొంగ నివ్వండి. ఆ పిమ్మట అన్ని సమస్యలు వాటంతటవే పరిష్కారమైపోగలవు. వాటిని ఎలా పరిష్కరించగలం? ఆ తరువాత ఏమి జరుగుతుంది.

బాధ్యతలను స్వీకరించడానికై కాంగ్రెసువారందరు సంసిద్ధం కావాలని హెచ్చరిస్తూ, అంతరంగిక కలహాలు వృద్ధిఅయితే దేశమే బలహీనం కాగలదని వివరిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు :-

"మనం పూర్తిగా, ముమ్మాటికీ సమైక్యతతో వ్యవహరించాలి. కాంగ్రెసులో వర్గాలు వుండడానికి అవకాశంలేనేలేదు.

"ప్రస్తుతం మైనారిటీ ప్రణాళికవల్ల భారతదేశంలోని నాలుగింట మూడువంతులను పూర్తిగా అభివృద్ధి చేసే అవకాశం లభించిందని, కాగా ఒక్క పరిపూర్ణమైనాభ్యర్థం, చేయడానికివీలులేదని వివరించారు.

"స్వాతంత్ర్య రథం కదిలి వస్తోంది. స్వాతంత్ర్య వీధికలు, ప్రతిపాదనికి చేరేటట్లుగా స్వతంత్ర భారతావని సర్వశక్తివిలసిత మైయ్యేటట్లుగా కృషి చేయవలసిన బాధ్యత ప్రతికాంగ్రెసువాడిపైన వుంది. పంచవర్ష ప్రణాళికను రూపొందించుకొని ఆ ప్రణాళిక ప్రకారం కృషిచేయాలి. పరిశ్రమలను నిర్మించి, వృద్ధిచేయాలి. సైనిక దళాలను నిర్మించి, అవి సర్వసమ్మతంగా వుండేటట్లు చూడాలి. కాంగ్రెసు సంస్థను ఇతరులు విమర్శించినంత మాత్రాన హానిగేదేమీ వుండబోదు.

"అనాలోచితంగా, ఆటకాయతనంగా ఈ తీర్మానాన్ని ఈ సభలో వర్కింగ్ కమిటీ ప్రతిపాదించలేదు. సర్వసమస్యలను కూలంకషంగా చర్చించి, అన్నింటిని గుర్తుంచుకొని చిత్తశుద్ధితోనే ఈ తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ ప్రతిపాదించింది."

## స్వదేశ సంస్థానాలు

స్వదేశ సంస్థానాల సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, సంస్థానాలు సర్వస్వతంత్రం కాగలవని ప్రకటనలుచేస్తున్న రాజకీయవేత్తలకు స్వాతంత్ర్యం అనే పదానికి బహుశా అర్థం తెలిసివుండక పోవచ్చునని, సర్దార్ పటేల్ అన్నారు.


D. C. M. 77.






ప్రతిపంటతోనూ నేలలో సహజంగావుండే ఖనిజ పదార్థములు తగ్గిపోతయ్యి.

మనకు మామూలుగా లభించేపంట అభివృద్ధి కావాలంటే ఈ తగ్గిపోయే ఖనిజపదార్థాల మొత్తం మళ్లీనేలకు చేర్చబడాలి.

మీభూమికి తగినంత ఫాస్‌ఫేట్ ఎరువులు వెయ్యండి దానివలన తంగా మీకు సారవంతమైన పంట ఇమ్మడిగా లభిస్తుంది.

డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు ధాన్యాలు, వరి. టీ.కాఫీ. పొగాకు, రబ్బరు. చెరకు, బంగాళాదుంపలు, పండ్లు. కూరగాయలు కొన్ని జనప మొదలైన వాటిని పండించే భూములకు ముఖ్యంగా పనికొచ్చేవి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

సూపర్ ఫాస్‌ఫేట్లను గురించి పరిపూర్ణ ప్రయోజనాలకు వెలలకు రాయండి.

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Danduvari St. & 99 Thiagarajapuri St. Nellore